# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కుకునూర్ పల్లి డిసెంబర్ 09/వుదయం:ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలుశ్రీమతి సోనియాగాంధీ గారి జన్మదినం సాధార్భంగా కుకునూర్ పల్లి మండలములోని బస్టాండ్ దగ్గర మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు , ఉద్యోగులు, సకలజనుల పోరాటాల మూలంగా,ప్రొఫసర్ జయశంకార్ సార్,మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి లాంటి వారు తెలంగాణ కోసం మరణించడం ద్వారా, తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలకు చూసి చెల్లించిన,శ్రీమతి సోనియాగాంధీ గారు పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టం జరిగింది. ఆ బిల్లును ప్రతిపక్షాలు కొంత మంది వ్యతిరేకించిన మోజువాని ఓటు ద్వారా పార్లమెంటు లోబిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినటువంటి తెలంగాణ ప్రదాత సోనియమ్మ గారికి ఘనంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు, గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడ

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేపట్టిన మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు




అలంపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజక వర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం వెనుక మట్టి రోడ్డు ఉంది. అయితే వాగులో ఉన్న బ్రిడ్జి వర్షకాలంలో నీటి వరదకు ఆ బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నాడంతో ప్రజలకు, వాహనదారులకు రాకపోకలకు పూర్తిగా ఇబ్బందిగా మారింది. ఇట్టి విషయం తెలుసుకున్న అయిజ పురపాలక సంఘ వైస్ చైర్మన్ మాల నరసింహులు స్వయంగా ఆ బ్రిడ్జి ని పరిశీలించి హెచ్చుతగ్గులు ఉన్న రోడ్డును తన సొంత ఖర్చులతో ట్రాక్టర్లతో మొరం తోలించి డోజర్ తో చదును చేయించారు.

# ఏడుపాయల్లో బహిరంగ వేలం



మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : పాపన్నపేట మండలంలోని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు బహిరంగ వేలం నిర్వహించారు. సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో చెప్పుల స్టాండ్ 01.01.2025 నుండి 31.12.2025 వరకు 1లక్ష 15వేలు %౹1,15000౹% కు ఏ. అరవింద్ హక్కు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, ఒడి బియ్యము, తలనీలాలు, కొబ్బరి ముక్కలు, పూజ సామాగ్రి సరి అయిన పాట రానందున మిగతా టెండర్లను వాయిదా వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణధికారి తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



%జన్నారం,డిసెంబర్ 9(వుదయం విలేఖరి) జన్నారం పట్టణంలోని డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ రాజమనోహర్ రెడ్డి పరిశీలించారు.మార్కెట్ యార్డు లో రైతులు ఆరబోసిన వరి ధాన్యం ఆదివారం రోజున కురిసిన భారీ వర్షానికి తడిచి ముద్దైపోయింది.దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.సోమవారం రోజున తహసిల్దార్ ఆ ధాన్యాన్ని పరిశీలించి తేమశాతం తదితర వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని ధాన్యం కొనుగోలు చేసి త్వరగా తరలించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఏం బుచ్చన్న,కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

ముథోల్, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్): భైంసా పట్టణ కేంద్రంలో సోమవారం అయ్యప్ప ఆరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను హరిహర క్షేత్రం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వాములు శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలో మహిళలు హారతులతో స్వామి వారి ఊరేగింపునకు స్వాగతం పలికారు. అయ్యప్ప నామ స్మరణతో ప్రధాన విధులు మారుమ్రోగాయి.

# డిక్కీజిల్లా సమన్వయ కర్త నల్ల శ్యామ్ కి ఘన సన్మానం



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 ( వుదయం ): దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంస్థ జగిత్యాల జిల్లా సమన్వయ కర్తగా రావల్లి గ్రామానికి చెందిన నల్ల శ్యామును నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందించిన సందర్భంగా దిక్కి జిల్లా సమన్వయకర్త నల్ల శ్యామును సోమవారం జిల్లా కేంద్రంలో వివిధ సంఘాల నాయకులు ఘన స్వాగతం తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నకుమల్ల లక్ష్మీనారాయణ , సామాజికవేత్త అక్క విజయ్ కుమార్ లు మాట్లాడుతూ దళితులు ఇండస్ట్రీలు వ్యవస్థను వ్యాపారంగంలో అభివృద్ధి పథంలో ముందు కొనసాగడానికి డిక్కీ సంస్థ ఎంత దోహదపడుతుందని ఈ సంస్థ 2010 సంవత్సరంలో స్థాపించబడి ఎందరో దళితులను వ్యాపారవత్తులుగా మార్చిన సందర్భాలు మెదక్ ఉన్నాయి అని అన్నారు ఇంతటి మహోన్నతమైన డిక్కీ సంస్థ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్గా నల్ల శ్యామును నియమించడం ఎంతో అభినందనీయమని కొనియారు. దళిత సామాజిక వర్గంలోనూ ఎంతోమంది చదువుకొని నిరుద్యోగ ఉన్నవారికి వివిధ రంగాల్లో వ్యాపారాలు నెలకొల్పి ముందుకెళ్లుటకు డిక్కీ సంస్థ ప్రభుత్వపరమైన ఇప్పించుటకు మధ్యవర్తిత్వం వ్యవహరించి ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. అనంతరం నల్ల శ్యామ్ మాట్లాడుతూ మనిషి ఎదుగుదలలో ముఖ్య భాగమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఒకటైన ఆర్థిక రంగంలో, డిక్కీ సంస్థ గత 20 సంవత్సరాలుగా పద్మశ్రీ మిలింద్ కాంబ్లి 2005 సంవత్సరంలో మహారాష్ట్రలోని పూణే వేదికగా స్థాపించడం జరిగింది. ఆ తర్వాత ఐదు సంవత్సరాల తర్వాత, అనగా 2010లో, పద్మశ్రీ రవి కుమార్ నర అప్పుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని ఈ సంస్థను స్థాపించారు. ఇలాంటి మహోన్నత సంస్థలో నేను సేవ చేయడానికి అవకాశం పొందడం నాకు ఎంతో సంతోషం. నన్ను నమ్మి ఇంత గొప్ప బాధ్యతను నా మీద ఉంచిన పద్మశ్రీ రవి కుమార్ నరకి, జాతీయ అధ్యక్షులు డిక్కీ, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ దాసరి మేడమ్కి, రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణ దాసరి కి, మరియు రాష్ట్ర ముఖ్య కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయకుండా, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా లోని దళితుల ఆర్థిక అభివృద్ధి కొరకు నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని అని అన్నారు. జిల్లా కేంద్రంలో నన్ను ఘనంగా సన్మానించిన వివిధ సంఘాల, సామాజిక బాధ్యులందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ స్వామి సైదుల విజయ్ శైలేందర్ అనిల్ లక్ష్మయ్య గజ్జల స్వామి బచ్చల స్వామి జర్నలిస్టు రవీందర్ రావు , జి శ్రీనివాస్, కాంతారావు, కందుకూరి నారాయణ, మల్లేశం , ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా “పంబా ఆరట్టు మహోత్సవం”

**స్వామియే శరణం అయ్యప్ప నామ స్మరణతో మారు మోగిన నర్సంపేట రహదారులు.**

**భారీ ఎత్తున తరలి వచ్చి పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజలు.**

**గత 21 ఏండ్లుగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరుగుతున్న మహోత్సవం.**





నర్సంపేట వుదయం ప్రతినిధి డిసెంబర్ 9.నర్సంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి పంబ ఆరట్టు మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నర్సంపేట ప్రజలు జరుతున్నారు. శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి “పంభాఆరట్” మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రధాన అర్చకులు గురుస్వామి బ్రహ్మ శ్రీ. వెంకటేశ్వర శర్మ ఆలయ పూజారి దేవేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. అభిషేక పూజా కార్యక్రమాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించినారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ అభిషేక పూజను తిలకించడానికి మాదన్నపేట చెరువు వద్దకు వేలాదిగా భక్తులు తరలివచ్చినారు. మాదన్నపేట కట్టపై నిర్ అయ్యప్ప స్వామి వారి జల క్రీడలను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ పంబా ఆరట్టు మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పెద్ది సుదర్శన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ పూజాభిషేకాన్ని నర్సంపేట ప్రాంత ప్రజల శ్రేయస్సు కొరకు అంకితమిచ్చినట్టు తెలిపారు. ఈ మహోత్సవంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీమతి. పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీ కిషన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజి ఎంపిపిలు, మాజి జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజి సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): మంజూరై పురోగతిలో ఉన్న పనులు ,అలాగే పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఆయా పాఠశాలలు,హాస్పిటల్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఆయా శాఖల ద్వారా పనులు మంజూరై మొదలుపెట్టి మధ్యలో ఆగిపోయినవి, అలాగే ఇంకా మొదలుపెట్టని, పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ నెలాఖరులోగా ఈ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సీఎం కప్ పోటీలను గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కలుషిత ఆహారం,అపరిశుభ్రత వంటి కారణాల వల్ల పాఠశాల విద్యార్థులు అసస్వతకు గురి కాకుండా అనారోగ్యం పాలు కాకుండా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినట్లైతే వెంటనే సవరించాలని అన్నారు. ఈ నెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా సందర్శనను విజయవంతం చేసినందుకు కలెక్టర్ జిల్లా అధికారులను అభినందించారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలని అన్నారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# హౌస్ టాక్స్ తగ్గించాలని విజ్ఞప్తి



మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఇంటి పనులు తగ్గించాలని ప్రజావాణిలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. 1980 లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ మంజూరు చేసిన ఇండ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన ఇట్టి ఇండ్లకు రామాయంపేట మున్సిపాలిటీ వారు సంవత్సరానికి సుమారు 4000/– వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని పరిశీలించి టాక్స్ తగ్గించాలని వారు కోరారు.

# సీనియర్ జర్నలిస్టును అవమానించిన ఐజేయు నేతలు

**ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్న నాయకులు**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శిగా పలు సంవత్సరాలు జిల్లా కోశాధికారిగా పనిచేసిన జర్నలిస్టుకు యూనియన్ లో అవమానమే మిగిలింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో యూనియన్ కార్యక్రమాలలో ఆయన సంస్థకు చెందిన జర్నలిస్టులను మమేకం చేసి అనేక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించిన ఆయనను సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన తాలూకా సమావేశం పలువురు చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నేతలు ఆయనను వేదిక మీదికి ఆహ్వానించకుండాఅవమానించారు.

ఏనాడు యూనియన్ అభివృద్ధికి పాటుపడకుండా యూనియన్ అంటేనే ఆమడ దూరంలో ఉండే నేతలను వేదికపై ఆహ్వానించడంతో సదరు నాయకులు వేదికకు దూరంగా ఉన్నారు. గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న ఆయనను ఇటీవల కొందరు నాయకులు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని యూనియన్ బలోపేతానికి సహకరిస్తూ యూనియన్ కు పూర్వ వైభవం తీసుకురావాలని కోరడంతో కలిసి పని చేద్దాం అనుకున్న నాయకుడికి అవమానం జరగడంతో అక్కడ ఉన్న పలువురు సీనియర్ జర్నలిస్టులు మీరు వేదిక మీద ఉండాలి కదా చివరగా ఎందుకు కూర్చున్నారని అడగడం గమనార్హం.

# విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి



జన్నారం,డిసెంబర్ 9(వుదయం విలేఖరి) విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం రోజున పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి నుండే ఒక ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అధికారి బర్ల కరుణాకర్,అధ్యాపకులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



పెద్దపల్లి జిల్లా:డిసెంబర్,9(వుదయం) ప్రతినిధి: కల్వశ్రీరాంపూర్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేన సదయ్య ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ సేవలను ప్రస్తావించారు. 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియను ప్రారంభించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఆమె పాత్రపై నేతలు ప్రత్యేకంగా చర్చించారు. అలాగే, ఆమె నాయకత్వంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన దశలను గుర్తు చేసుకున్నారు.2024 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రావడం, అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం కూడా ఈ వేడుకల్లో ప్రత్యేకంగా ప్రస్తావన పొందింది. తెలంగాణ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని నేతలు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. మున్నీర్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సబ్బని రాజమల్లు, మదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పార్టీ నాయకులు వెల్లడించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక.

**యూత్ అధ్యక్షుడిగా పుల్యాల. శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక.**



భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం లోని పర్లపల్లి గ్రామంలో నూతనంగా అంబేద్కర్ యూత్ గ్రామ కమిటీ సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. యూత్ అధ్యక్షుడు, పులయల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా పుల్యాల. శ్రీనివాస్ మాట్లాడుతూ

భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అంటరాని తరాలు అసమానతలను చవి చూశారని అన్నారు . ఇలాంటి సంఘటనలు నా ప్రజలు అనుభవించకూడదని ఎంతో ప్రయాసపడి రిజర్వేషన్లు నర్సరించి భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని తెలియజేశారు. రాజ్యాంగంలోని చట్టం ప్రకారం, మహోన్నత వ్యక్తి పేరు మీద మనమందరం అంబేద్కర్ పేరు మీద మన గ్రామ యూత్ సంగంఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనమని ఆయన అన్నారు, ఈ క్రింది వ్యక్తులకు మిగతా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. పులయల రాజు ప్రధాన కార్యదర్శి, ఈర్ల అశోక్ , సహాయ కార్యదర్శి ,సురేష్ కోశాధికారి, ఈర్ల తిరుపతి గ్రామ పెద్ద సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది .

# ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలి

**–సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలి**
**టీయూడబ్ల్యుజె (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాంతి మధుగౌడ్**
**–ఇతర యూనియన్ల నుంచి టీయూడబ్ల్యుజె (ఐజేయూ)లో చేరిన 93 మంది జర్నలిస్టులు**
**–విజయవంతమైన టీయూడబ్ల్యూజే ఐజేయూ తాలూకా సమావేశం**
**–ఏకగ్రీవమైన నాగర్ కర్నూల్ తాలూకా కమిటీ ఏకగ్రీవం**




నాగర్ కర్నూల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రా%శీ%తి మధుగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ మీటింగ్ హాల్లో సోమవారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యుజె (ఐజేయూ) తాలూకా సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విలువలతో కూడిన జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజేయూ) ఒక్కటేనన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా యూనియన్ జర్నలిస్టుల పక్షాననే నిలుస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికై సమిష్టి నిర్ణయాలు, ఐక్య కార్యచరణ అమలు చేస్తుందన్నారు. యూనియన్ లో ప్రాథమిక సభ్యుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు సమాన గౌరవం, సమాన హక్కులు ఉంటాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలైన డబల్ బెడ్ రూం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు అందరికీ అందే విధంగా పారదర్శకంగా యూనియన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లపుడూ జర్నలిస్టుల పక్షమేనన్నారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్ల నుంచి పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ స్పష్టమైన అవగాహనతో కృషి చేస్తున్నారని తెలిపారు. మీడియా అకాడమీ చైర్మెన్, రాష్ట్ర అధక్షులు నిత్యం జర్నలిస్టులకు వెన్నంటే ఉంటారన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలి సుదర్శన్ రెడ్డి, రాములు నాయక్ లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. మండల స్థాయి నుంచి యూనియన్ బలోపేతం చేసి యూనియన్ పట్ల జర్నలిస్టుల విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్ కుమార్, కంది కొండ మోహన్, పుట్టపాగ వెంకట స్వామిలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సంక్షేమానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కాపాడే బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, టీయూ డబ్ల్యుజె–143 యూనియన్ ల నుంచి 93 మంది టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, శ్యామ్, జిల్లా నాయకులు కొండకింది మాధవరెడ్డి, పట్టాభి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు కంది కొండ రమేష్, హకీమ్ కిషోర్, పంగిడి చెరువు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, బాలకృష్ణ, రామకృష్ణ, అవుట శ్రీనివాసులు, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీపతి, యూనియన్ సభ్యులు దస్తగిరి, ఎస్ ఎస్ బాబు, సుదర్శన్, పృథ్వీ, కిషోర్, శ్రీధర్, నరేష్, జహీర్,

ముబీన్ ఖాన్, అనీస్ ఖాన్, సహదేవుడు పాల్గొన్నారుఏకగ్రీవంగా తాలుకా కమిటీ ఎన్నిక ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన సీనియర్ నాయకులు బాల స్వామి, శేఖర్, వెంకట్ ల సమక్షంలో నాగర్ కర్నూల్ తాలూకా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ తాలూకా అధ్యక్షులుగా సందు యాదగిరి (జనం సాక్షి బ్యూరో), ప్రాధాన కార్యదర్శిగా సాయిలు సాగర్ (హెచ్ఎం టివి) ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి. దర్వేష్ ఖాద్రి (మనం దిన పత్రిక), హౌసింగ్ ఇంచార్జ్ గా సీనియర్ జర్నలిస్టు దినకర్, కోశాధికారిగా అల్లం పల్లి రమేష్ ( జనం సాక్షి), ఉపాధ్యక్షులుగా దిలీప్ (నమస్తే తెలంగాణ, తిమ్మాజిపేట) శ్రీరాములు (సాక్షి, తెలకపల్లి), రాంప్రకాష్ (బిగ్ టీవీ), జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి.నజీర్ అహ్మద్ (రహనుమా–ఎ–దక్కన్ ఉర్దూ డైలీ, స్టాఫ్ రిపోర్టర్), బంగారయ్య (సూర్య దిన పత్రిక , బిజినేపల్లి), నరేందర్ (ఈనాడు, తాడూరు), లీగల్ అడ్వైజర్ గా రాంబాబు (న్యూస్ బూమ్ ఇంగ్లిష్ డైలీ), కార్యవర్గ సభ్యులుగా కొమ్ము మన్యం (సాక్షి తిమ్మాజిపేట), మిద్దె బంగారయ్య (దిశ బిజినపల్లి), భరత్ (రాజ్ న్యూస్), వెంకట్ నారాయణ (దిశ తాడూరు), సాయి (ఆంధ్ర ప్రభ తెలకపల్లి), బైరెడ్డి వెంకట్ రెడ్డి(జనం సాక్షి, నాగర్ కర్నూల్), కావలి కృష్ణ (వాయిస్ ఆఫ్ వర్డ్స్, ఇంగ్లీష్ డైలీ నాగర్ కర్నూల్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర నాయకులు కొత్త కార్యవర్గానికి శుభాకాంకాశాలు తెలిపారు.

## కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించిన కోరుట్ల కాంగ్రెస్ నేతలు...**



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సూచనలతో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమెను నిజమైన ఛాంపియన్ అని కొనియాడారు ప్రజా జీవితంలో గాంధీ చేసిన కృషి లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిందన్నారు అత్యధిక కాలం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేసిన సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారని ప్రజా జీవితంలో ఆమె చేసిన సహకారం మిలియన్ల మందికి స్ఫూర్తి నిచ్చిందని మహిళల సాధికారత సామాజిక న్యాయం సమ్మిళిత వృద్ధిని కాంపియన్ చేయడం ఆమె దృష్టి మిలియన్ల మంది అట్టడుగు ప్రజల అభ్యున్నతికి భారతదేశ సంక్షేమ రాజ్యాన్ని బలోపేతం చేయడానికి దారి తీసిందని కాంగ్రెస్ అధ్యక్షురాలిగా యూపీఏ చైర్‌పర్సన్‌గా ఆమె సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ఆహార హక్కు నుండి విద్యా హక్కు సమాచార హక్కు వరకు–ఈ మైలురాయి చట్టాలు భారతదేశ రాజకీయ సామాజిక ఆర్థిక దృశ్యాన్ని పునర్నిర్మించాయన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పన్నాల అంజిరెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలెటి మహిపాల్ రెడ్డి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ రిజ్వాన్ అక్బర్ పశువుల కృష్ణ ప్రసాద్ ఎంబెరి సత్యనారాయణ మ్యాకల నర్సయ్య శ్రీరాములు అమరేందర్ సోగ్రాభి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జయంతి వేడుకలు



అలంపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సర్కిల్ నందు సోమవారం సోనియా గాంధీ జయంతి సంబరాలు అయిజ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగినది. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియపరిచారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ 60 ఏళ్ల పోరాట పటిమను సహకారం చేసిన స్ఫూర్తి ప్రదాత అంటూ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అదేవిధంగా మొదటిసారిగా సోనియాగాంధీ జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రులు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్స్ వలి ఆచారి, మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న,పట్టణ అధ్యక్షుడు మధు కుమార్, సులోచనమ్మ,ఆర్. శ్రీధర్, కృష్ణ రెడ్డి, కాంగ్రెసు పార్టీ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీ యూ డబ్ల్యూ జే ( ఐ జే యు )కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా టీవీ 9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక

కరీంనగర్,డిసెంబర్9(వుదయం ప్రతినిధి) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే ఎన్నికలలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోసం కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల



బాధ్యులు తనపై గౌరవం ఉంచి , ఏకగ్రీవం కోసం అందించిన సహాయ సహకారాల కు , అండగా నిలిచిన తోటి జర్నలిస్టులందరికీ సంపత్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సంపత్ ను పలువురు జర్నలిస్టులతో పాటు, మిత్రులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా తన సారథ్యంలో జర్నలిస్ట సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంపత్ తెలిపారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు..



పరకాల డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) ఏఐసీసీ అగ్రనేత, శ్రీమతి. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం ఉదయం పరకాల శాసనసభ్యులు సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వార్డ్ ప్రజల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, బొచ్చు భాస్కర్, పరకాల మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ యూత్ కాంగ్రెస్ మండల సెక్రటరీ సిలువేరు వెంకటేష్ మరుపట్ల మహేష్.వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోలోకేటెడ్ అంగన్వాడి సెంటర్స్ లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09( వుదయం ) :ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బీర్పూర్ మండలంలో గల కోలోకేటెడ్ అంగన్వాడి సెంటర్స్ లో సోమవారం సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాల్ను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో లచ్చాలు పాల్గొన్నారు. సందర్భంగా ఫ్రీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్స్ పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా పిల్లలకు డ్రాయింగ్ వేసుకోవడానికి రౌండ్ టేబుల్ మరియు రీడింగ్ టేబుల్ మరియు బుక్ రాక్స్ అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సూపర్వైజర్ నీలిమ, లత, శైలజ అంగన్వాడీ టీచర్స్ , తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

## న్యాక్ ఆధ్వర్యంలో సినిమా టెక్నాలజీ సాఫ్ట్ వేర్ కోర్సులు

మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత కోర్సులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా సెంటర్ సీనియర్ డెమాన్స్ట్రేటర్ కె.రామకృష్ణ చారి మాట్లాడుతూ తెలంగాణ నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ వారి సౌజన్యంతో అడ్మిషన్స్ నోటిఫికేషన్ సినిమా టెక్నాలజీ, స్టాప్ వేర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9908751654 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## టైగర్ రిజర్వును సందర్శించిన అగ్రికల్చర్ విద్యార్థులు



జన్నారం,డిసెంబర్ 9(వుదయం విలేకరి) జన్నారంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు సందర్శించారు.సోమవారం రోజున వారు పట్టణంలోని కవ్వాల్ అటవీ అభయారణ్యంలోని గోండుగూడా లోని అభయారణ్యాన్ని తిలకించారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు వారికి బటర్ఫ్లై గార్డెన్,గడ్డి క్షేత్రాలు,వన్యప్రాణులు రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సన్న వడ్లకు రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలి.



శంకరపట్నం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం సన్నవడ్లకు ప్రభుత్వం బోనస్ 500 రూపాయలు ప్రకటించిన విషయం తెలిసినదే కొన్ని సీడ్స్ కంపెనీలు ముందుగా ప్రభుత్వం బోనస్ ప్రకటిస్తే మేము కూడా ఇస్తాం అని చెప్పి సన్న రకాలు పెట్టించి ఇప్పుడు 2500 2600 రూపాయలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నాయి రైతులు దీని గమనించి సీడ్స్ ఆర్గనైజర్స్ డబ్బులు ఇచ్చే ముందు బోనస్ డబ్బులు కలిపి ఇవ్వాలని అడగండి ఇవ్వకుంటే రానున్న రోజుల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదిక అందించి బోనస్ డబ్బులు సీడ్స్ కంపెనీ యజమానులు ఇచ్చే విధంగా విధంగా పోరాటాలు చేస్తామని బిజెపి నాయకుడు యువ రైతు బొడిగే నరేష్, హెచ్చరించారు.సీడ్ కంపిని యజమానులు విత్తనాల రేటు పెంచి రైతుల నుండి వసూలు చేస్తూ రైతులకు ఇచ్చే బోనస్ మాత్రం ఇవ్వడానికి తగ్గించి ఇస్తున్నారన్నారు. సీడ్ కంపెనీ నిర్వాహకులపై తగు చర్యలు తీసుకొని బోనస్ డబ్బులు చెల్లించి విధంగా చూడాలని కోరారు.


## పుట్టినరోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి పలాభిషేకం, కేక్ కటింగ్.

**మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**

ఖానాపురం డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి.కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సందర్భంగా మండల కేంద్రంలోని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించినట్టు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షంరెడ్డి, మండల మాజీ యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, కోరే రాములు, వల్లే రవి, చూడి బాల్ రెడ్డి, నాగరాజు, కిరాన్, యాకయ్య, సాంబయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## సార్.... తాగునీటి సమస్యను పరిష్కరించండి



మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల కేంద్రంలోని 6వ వార్డులో గత కొంతకాలంగా నీళ్ల రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా 6వ వార్డ్ ప్రజలు మాట్లాడుతూ... గతంలో వచ్చిన మంచినీరు సుమారు సంవత్సర కాలం నుండి రావటం లేదని గ్రామపంచాయతీలో ఈవో కి పలుమార్లు సమస్య తెలుపుతున్న ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదు వారు అంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మా సమస్య తీర్చాలని వారు కోరుతున్నారు.

## జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ కామ్రేడ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నగ్రామస్తులు.



ఖానాపురం డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మాజీ కామ్రేడ్ కోడి మంజుల గత కొన్ని రోజుల క్రితం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ కామ్రేడ్ను మర్యాద పూర్వకంగా కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి యోగక్షేమాల గురించి గ్రామస్తులు అడిగి తెలుసుకొని మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ లాల్ పాషా, పసునూరి పులి వెంకన్న, చెడిపాక రామస్వామి, కొమ్ము అయిలయ్య,ఎడెల్లి రమేష్, లావుడియా ఫకీర్,బొల్లం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉన్నారు.. అన్నెబోయిన సుధాకర్



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 9, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ.. 60 ఏండ్ల తెలంగాణ రాష్ట్ర కళ సాకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లి సైదులు,దండెంపల్లి రామనరసయ్య, నరిగె శంభయ్య, చంద్రారెడ్డి,మాజీ యంపిటీసిలు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి నిమ్మల క్రిష్ణమూర్తి,మండల అధికార ప్రతినిధి బోడ విజయ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మారుపాక శ్రీదర్, నిమ్మల క్రిష్ణ,పాకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎమ్పిటిసి, వార్డ్ కౌన్సిలర్స్, గ్రామ పంచాయతీల సంఖ్య పెంచాలి



అలంపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మీడియా సమావేశం లో మాట్లాడుతూ పెరిగిన జనాభా, ఓటర్లకు అనుగుణంగా నూతన ఎంపిటిసి స్థానాల ఏర్పాటు, జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల లో పెరిగిన జనాభా, ఓటర్ల అనుగుణంగా వార్డు లను పెంచుట ఆయా మండలాలలో మిగిలిన ఆవాస గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలు గా గుర్తించి ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం నూతన ఓటర్ల జాబితాలను ప్రచురించింది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న మండల కేంద్రాలలో, మేజర్ గ్రామ పంచాయతీలలో గతంలో కంటే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినందున పెరిగిన జనాభా మేరకు నూతన ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పట్టణాలలో పెరిగిన జనాభా మేరకు గద్వాల, అయిజ, అలంపూర్, వడ్డేపల్లి నాలుగు మున్సిపాలిటీలలో వార్డుల సంఖ్యను పెంచాలని, పెరిగిన గ్రామీణ జనాభా, ఓటర్లకు అనుగుణంగా ఆయా మండలాల్లో అర్హత ఉన్న ఆవాస గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా గుర్తించి, ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు పెంచాలని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు కంపాటి భగత్ రెడ్డి, ప్రదీప్ స్వామి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప..

వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్



అలంపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. సోనియాగాంధీ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశలకు ప్రాణంపోసి మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆనందం వ్యక్తంచేస్తూ కేక్ కట్ చేసి, సోనియా గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఫాక్ట్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు దోమ తెరల పంపిణీ..



పరకాల డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఎరువుల కంపెనీ ఫాక్ట్ కంపెనీ వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతు సోదరులకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫాక్ట్ ఎరువులు 1947లో ఉద్యోగ మండల్ లో ఉత్పత్తిని ప్రారంభించారనీ తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు రైతు శ్రేయస్సు ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన ఎరువులను రైతులకు అందించే సదుద్దేశంతో రైతును రాజును చేయాలనే నేపథ్యంలో రైతులకు ఎరువులను అందజేస్తున్న కంపెనీ ఫ్యాక్ట్ కంపెనీ అని ప్రస్తుతం 20-20-0-13, %మీరా%, 15-15-15, అమోనియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులంతా అధిక దిగుబడి సాధించాలంటే ఫ్యాక్ట్ కంపెనీ ఎరువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి. విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని గందె వెంకటెశ్వర్లు , డీలర్ ఆనందం, రైతులు దగ్గు విజ్జన్ రావు, సుమారు 70 మంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## పరకాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్.



పరకాల, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు సోమవారం రోజున కేక్ కట్ చేసి పాలభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరు గ్యారంటీల హామీ అమలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మండల అధ్యక్షుడు కటుక్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,కౌన్సిలర్లు మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమారఘుపతి,మీడియా ఇంచార్జ్ దార్న.వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు,ఎండి రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్,ఎండి.జాఫర్ రిజివి,మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, పబ్బా శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, పసుల విజయ లక్కం వసంత దాట్ల కోమల కుక్కిరాల స్వాతి దామ రజని రుద్రమ్మ బండారి కృష్ణ, గొటే రమేష్,వెల్దండ సురేష్ కుమార్,బొచ్చు శ్రీధర్,సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, ఏకు బొబ్బిలి బొచ్చు జెమిని, మచ్చ సుమన్ తిరుపతి రావు మరియు పరకాల దుప్పటి రాజేష్ మండల తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు




హనుమకొండ, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి) :హన్మకొండ, వరంగల్ జిల్లా లా లీగల్ సెల్ చైర్మన్ లా ఆధ్వర్యంలో సోమవారం రోజున తెలంగాణా రాష్ట్రం ఇచ్చిన తల్లి, కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ శాభ్యురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోట రాజుకుమార్, సముంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్ట్ ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేక్ కటింగ్, పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది.

అనంతరం మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి యావత్ తెలంగాణ ప్రజలు మరియు అన్ని రాజకీయ పార్టీలు ఋణ పడి ఉంటాయి. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది పరుగులు తీస్తుంది .ప్రజా పాలన లో తెలంగాణ ప్రాంతం సస్య సామలం కావాలి అని ప్రజల సంక్షేము మా ప్రజా పాలనా లక్ష్యం. అభివృద్ధి ని గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలపడం సోనియా గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.., ఇంకా ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర సెక్రటరీ జగన్మోహనరెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ -చైర్మన్ నల్ల మహాత్మా, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వినర్ కందుకూరు రాజీనీకాంత్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సముంతుల శ్రీనివాస్, హన్మకొండ లీగల్ సెల్ చైర్మెన్ తోట రాజుకుమార్, భాస్కర్ రేడ్డి, పోశెని రవీందర్, లాడే రమేష్,నీలా శ్రీధర్ రావు,రఫ్ సార్, అయిత. ప్రసాద్, రవి, దయాన్ శ్రీనివాస్ ,సిద్ధం యుగేందర్, మారేడు. శ్రీనాథ్, ఇజగిరి సురేష్, సిద్దునాయక్, రాజకుమార్, అశోక్, నిఖిల్, రమేష్, శ్రీనివాస్, పటేల్, ఆశీర్వాదం, సంబాశివరాజు, రమాదేవి, ఉమారాణి, మోహన్ లాలు, తలకొల అశోక్, దేవేందర్, నరేందర్ ,సుజాత, వాణి, వేద, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మార్పు రావాలి

ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యూరిటి, డిజిటల్ మీడియాపై అవగాహన సదస్సు



హనుమకొండ, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి) : బాలవికాస లో మాడ్రన్ అవేర్ నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యూరిటి, డిజిటల్ మీడియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏ.సి.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లకు చట్టపరమైన గుర్తింపు హక్కు, సమాన అవకాశాలు మరియు ఉపాధిలో వివక్షత లేని హక్కు, గృహ ప్రవేశం, విద్యలో సమానత్వం, ఉంటుందని, మరియు వారిపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. సామాజిక వేత్త, ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అడ్వైజర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి, గతంలో కంటే ఇపుడు ట్రాన్స్ జెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం వారికీ అవకాశాలను కల్పించడం జరిగింది. మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ట్రాన్స్ జెండార్లను హోం గార్డ్ గా నియమించడం జరిగింది. ఇలాంటి మరెన్నో అవకాశాలు ఈ రాష్ట్రప్రభుత్వం కల్పించాబోతుంది. ఇలంటే సమూల మార్పులు జరిగేం క్రమంలో మీరు ఈ బెగ్గింగ్ విధానాన్ని విడిచి పెట్టి మీకు సమాజంలో ఒకే పేరు తెచ్చుకోవాదానికి ప్రయతిన్చాలై. అతి త్వరలో ప్రతి నియోజకవర్గంలో శాసన సభ్యులను కలిసి నియోజకవర్గంలో ఎంతమంది ట్రాన్స్ జెండార్లు ఉన్నారు వారికీ ఏం వసతులు కావాలో తెలుసుకుందామని అన్నారు. ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ స్టేట్ ప్రెసిడెంట్ లైలా మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉంటాయని మన రాజ్యాంగం మనకు చెబుతోంది. ఇక్కడ వ్యక్తి అనే పదం ఆడ మగకు మాత్రమే కాదని ట్రాన్స్ జెండర్లకు వర్తిస్తుందని, దేశంలో ప్రతి ఒకరికి ఉపాది విద్యా ఆరోగ్య సంరక్షనతో పాటు అన్ని పౌర హక్కులు ఉంటాయని. కాబట్టి ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలక వర్గ సభ్యులు ఇవి శ్రీనివాస్, బిళ్ళ రమణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంజిత, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు హృదయపూర్వక ఆత్మీయ భరోసా.

ఇరు కుటుంబాలకు మనోధార్యాన్ని కల్పించిన జిల్లా మండల నాయకులు.



భూపాలపల్లి డిసెంబర్09(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల రాఘవ రెడ్డి పేట లో మందకృష్ణ మాదిగ పిఎ దూడపాక శ్రీనివాస్ తాత దూడపాక లింగయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుటుంబానికి మనోధయాన్ని కల్పించి అండగా ఉంటానని తెలుపడం జరిగిందని తెలియజేశారు.

అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి పోచమ్మ పరమానందించగా వారి కుటుంబానికి కూడా తొమ్మిదో రోజు అయినందున ఈ సందర్భంగా వాళ్ళ కుమారుడైన మారపల్లి .రాజుకు అండగా ఉంటారని మనోధైర్యం కల్పించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅంబాల చంద్రమౌళి మాదిగ జయశంకర్ భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి కార్యక్రమంలో మారపెల్లి మల్లేష్ సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎర్ర ఆదిత్య కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రొంటాల సంపత్ ఆకినపల్లి ఎంపీటీసీజిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పార్నంది బిక్షపతి మాదిగ ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు బోయని కిష్టయ్య ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేనుకుంట్ల శంకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మండల గౌరవ అధ్యక్షులు మత్స సారయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంధం రాజ శంకర్ మాదిగ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఐ రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ గురించి శిక్షణ కార్యక్రమం



గద్వాల డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి )జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో (ఓల్డ్), జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప అధ్యక్షతన కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుండి ఆర్మాన్ ఫౌండేషన్ ద్వారా వచ్చిన డాక్టర్ల బృందం, ఇంటిగ్రేటెడ్ ఐ రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ గురించి ఆరోగ్య కార్యకర్తలకు 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన ఇటిక్యాల, మానవపాడు, క్యాతురు, వడ్డేపల్లి, రాజోలి, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో గర్భిణీ స్త్రీలకు(హై రిస్క్ లక్షణాలు) రక్తహీనత, హైపర్ టెన్షన్, ఫిట్స్, జాండీస్, శ్వాస కోస ఇబ్బందులు, జ్వరము, 24 వారాలలోపు రక్తస్రావం కావడం, నెలలు నిండకముందే కాన్పు కావడం, పిండం కదలికలు లేకపోవడం, గర్భిణీ సమయంలో వచ్చే షుగర్ వ్యాధి, మొదలగు లక్షణాలను ఎలా గుర్తించాలి. ఎలా ఫాలోఅప్ చేయాలి, గర్భిణీ సమయంలో వచ్చే వ్యాధులను ఎలా నివారించాలి అనే వాటి గురించి ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణకు మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసూన రాణి, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. తన్వీర్ రిజ్వాన, డాక్టర్ మౌనిక, ఇతర డాక్టర్ల బృందం ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, తిరుమలేష్ రెడ్డి, వరలక్ష్మి, పుష్ప, ప్రమోద (డాటా ఎంట్రీ ఆపరేటర్స్) పాల్గొన్నారు..

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ మెదక్ డిపో మేనేజర్ సురేఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ పట్టణంలోని బస్టాండులో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు 7842651592 నంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే ప్రయాణికులు, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వెలికట్ట అడ్డ రోడ్డులో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

కొండపాక డిసెంబర్09(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం రోజు మండల పరిధిలోని వెలికట్ట %శ% రోడ్ లో మండల అధ్యక్షులు వానరి లింగారావు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు , ఉద్యోగులు, సకలజనులపోరాటాలుచేసారన్నారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ లాంటి మేధావులు పాల్గొన్నారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి లాంటి ఎంతో మంది బలిధానాలుకూడా చేసుకున్నారు. తెలంగాణ ప్రజల అవసరాలు, ఆశయాల కనుగుణంగా ఆనాడు ప్రత్యేక తెలంగాణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి మనకు స్వంత రాష్ట్రం ప్రసాదించిన దేవత అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిపి అనసూయ కనకరాములు, కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేష్, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ మహిల అధ్యక్షులు సుశీల,



పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, మాజీ యూత్ ప్రెసిడెంట్ బట్ట పరశు రాములు,యూత్ ప్రెసిడెంట్ బాబు , పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాస్ , సోషల్ మీడియా ఇంచార్జ్ చిరంజీవి ,గ్రామ అధ్యక్షులు తిరుపతి, అంజయ్య, కొమురయ్య , శ్రీనివాస్ , అఖిల్,కరుణాకర్, వెంకటేశం, తాజా మాజీ ఉప సర్పంచ్ రమేష్, పార్టీ నాయకులు

# గ్రూప్ 2 పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి.

## జిల్లావ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

## జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం.

నాగర్ కర్నూల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి)సోమవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ దేవ సహాయం గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. అధికారులతో మాట్లాడుతూ. డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో ఉదయం మరియు మధ్యాహ్నం నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష ను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు, పోలీస్ బందోబస్తు, పరీక్ష కేంద్రాల చుట్టూ 144వ సెక్షన్ విధింపు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, జిరాక్స్ సెంటర్ల మూసివేత, స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాటు, అభ్యర్థులకు అవసరం అయినా రవాణా సదుపాయం మంచినీటి వసతి, నిరంతర విద్యుత్తు, పరీక్షా కేంద్రాలలో వైద్య బృందాల ఏర్పాటు,బయోమెట్రిక్ ఇన్విజిరేటర్ ల శిక్షణ, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో 9731 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరవుతున్నారని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, ఆర్డీవోలు ఎంపీడీవోలు తహసిల్దార్లు, నాగర్ కర్నూల్ డిపో మేనేజర్, విద్యుత్ శాఖ అధికారులు ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# స్టేట్ సివిల్ సప్లై అధికారుల దాడులు...





మెదక్, ( 2024 డిసెంబర్ 09 వుదయం ప్రతినిధి : నిజాంపేట మండలం నంది గ్రామ గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ ద్రోణాచార్యుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఒక ఇంట్లో పిడిఎఫ్ బియ్యం ఉన్నాయని అనుమానంతో సదరు ఇంటి యజమాని లేనందున ఆ ఇంటిని సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఇంటి ఓనర్ వచ్చిన తర్వాత పంచనామా నిర్వహిస్తామని విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ ద్రోణాచార్యులు, స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎస్ ఐ సాంబశివరావు, స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎంఆర్ఓ ప్రభాకర్, నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, మండల ఆర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఇతర శాఖల పనులు కూడా పంచాయతీ కార్యదర్శిలే చేయాలా.?

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) ఇతర శాఖల పనులను సైతం గ్రామ పంచాయతీ కార్యదర్శులే చెయ్యాలా అని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య నాయకుడు సృజన్ ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు నేడు ఎంపీడీవోకు సమస్యలను పరిష్కరించే విధంగా డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాలనలో ఏ శాఖకు సంబంధించి వారి పనులను పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శులే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం వేసవికాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచినీరుకు సంబంధించి మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ఎల్ ఎస్ ఆర్ సర్వే నిర్వహించడం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కులగనాన సర్వేలో గ్రామపంచాయతీ కార్యదర్శులు కీలక బాధ్యత వహించి వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని అన్నారు గత



పది నెలలుగా గ్రామ పాలకులు లేక గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినా ప్రజలకు సమస్యలు ఏర్పడకుండా ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మంజూర్, కల్పన ,స్వాతి, రమేష్,తోపాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల కలను నిజం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ

బెల్లంపల్లి, డిసెంబరు09 (వుదయం ప్రతినిధి) 60 ఏళ్ల కలను నిజం చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ విష్ణు కళ్యాణ్, పార్టీ మండల అధ్యక్షుడు ఈసా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించిన సోనియా గాంధీ ని తెలంగాణ ప్రజలు ఎన్నిటికి మరిచిపోరని పార్టీకి నష్టం జరిగినా 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి అని కొనియాడారు. మండల అధ్యక్షులు మాజీఎంపీపీ సిరంగి శంకర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన శివకృష్ణ నాయకులు మాసడి తిరుపతి, ఆర్ఎంపీ లు శంకర్, సత్యం, ముస్కా సాగర్, నల్లుల మహేష్, ముదం రఘు, సింగరావ్ రఘు, శ్రీధర్ ఎండి గౌస్ కోరాళ్ల శంకర్, రాజేశం రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ కి రుణపడి ఉంటారు . భూక్య గోపాల్ నాయక్ మండల అధ్యక్షులు

చెన్నరావుపేట. డిసెంబర్09 (వుదయం ప్రతినిధి): యావత్ తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా సోమవారం రోజు చెన్నారవుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోలేనిదన్నారు తెలంగాణ సమాజం సోనియాగాంధీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సుధన్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ లు ఆవుల రాములు ఈర్యా నాయక్ మజ్జిక రాంబాబు మల్లారెడ్డి మెంతుల రమేష్ పింగిలి అశోక్ రెడ్డి జోరు వీరయ్య గౌడ్ కూస సుదర్శన్ తోట రాము కొల విజయ్ జెపాల్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్ మహేందర్ వీరస్వామి హనుమ నాయక్ నర్సింహ నాయక్ రవి నాయక్ మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ ఎస్సి సెల్ నాయకులు కణ్ణమ్ సందీప్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ నాని సందీప్ గ్రామ నాయకులు ఎల్లగౌడ్ భద్రు నాయక్ వాలు నాయక్ సేవియ యువజన కాంగ్రెస్ నాయకుడు శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



శంకరపట్నం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండల కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కేశవ పట్టణంలో ప్రధాన రహదారి ప్రక్కనే కాంగ్రెస్ జెండా వద్ద నిర్వహించారు . కేకు కట్ చేసి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు. అనంతరం మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగ మండల కాంగ్రెస్ యువత అధిక సంఖ్యలో పాల్గొని బ్లడ్ డొనేషన్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొప్ప గోని బసవయ్య గౌడ్, బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి రజక, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మాజీ సర్పంచులు గోడిశాల రాజ కొమురయ్య గౌడ్, పల్లె పాపిరెడ్డి, తాటికొండ సదానందం చారి, కవ్వ పద్మ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహమ్మద్ షారుక్, నాయకులు దేవునూరి కిష్టయ్య, కుమార్, షారుక్ ,ప్రవీణ్, రాయ మల్లు, వీరయ్య, తిరుపతి, రాజ కొమురయ్య, తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

## సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గానికి సన్మానం

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో త్యాగధనుల గాంధీ నెహ్రూ కుటుంబంలో ఒకరైన కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ 125 ఏళ్ళ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి నాలుగు సార్లు అధినేత్రిగా ఎన్నికై అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన నాయకురాలుగా నిలిచారని యూపీఏ జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారని ఆరు సార్లు ఎంపీగా 15 ఏళ్ళు అధ్యక్షురాలుగా ఉన్నత సేవలు అందించారని సమసమాజ స్థాపన సామాజిక సమైక్యత కోసం కృషి చేశారని తెలంగాణ ఏర్పాటు అనేది సోనియా గాంధీ వల్లే జరిగిందన్నారు యూత్ కాంగ్రెస్ కు సంబంధించి నూతనంగా ఎన్నికైన కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేశ్ ఎండి రిజ్వాన్ పాషా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు కరిపెల్లి అజయ్ రెడ్డి కాశిరెడ్డి వెంకటరెడ్డి లకు శాలువలతో సత్కరించారు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని నూతన కమిటీని కోరారు పార్టీ కష్ట కాలంలో ఎన్నో అవమానాలు అక్రమ అరెస్ట్ లు కష్ట నష్టాలను ఎదుర్కొని నిలబడి జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరచి పార్టీకి సేవలను అందించిన నాయకులలో ఒకరైన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించారు అనంతరం ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ యుపిఎ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన సోనియాగాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి లో ముందుకు వెళ్లిందని సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పాటు అయిందన్నారు అదే విధంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించి పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నేను చేసిన సేవలను గుర్తించి సన్మానం చేసిన మహమ్మద్ నసీర్ తో పాటు వెంకటాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బర్కం చిట్టి బాబు కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నబి మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి బర్కం నర్సయ్య బూత్ ఎన్రోలర్ బర్కం రాజేందర్ కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్ రాసత్ పాషా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్లు పిట్టల రమేష్ నూతీపెల్లి మధు కాంగ్రెస్ నాయకులు ధ్యావనపల్లి గోపి కట్ట వెంకటేశం జైన్ రాజ్ కుమార్ పిట్టల శ్రీధర్ కుమ్మరి గంగా రెడ్డి నజిర్ అలీఫ్ కిరణ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు సాధిక్ ధ్యాగ శ్రీనివాస్ పిట్టల రాకేష్ ఓరుగంటి రాజు మహమ్మద్ నసీర్ తదితరులు పాల్గొన్నారు



# ఇతర శాఖల పనులు కూడా పంచాయతీ కార్యదర్శిలే చేయాలా.?

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) ఇతర శాఖల పనులను సైతం గ్రామ పంచాయతీ కార్యదర్శులే చెయ్యాలా అని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సమ్మయ్య నాయకుడు సృజన్ ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు నేడు ఎంపీడీవోకు సమస్యలను పరిష్కరించే విధంగా డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాలనలో ఏ శాఖకు సంబంధించి వారి పనులను పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శులే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం వేసవికాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచినీరుకు సంబంధించి మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ఎల్ ఎస్ ఆర్ సర్వే నిర్వహించడం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కులగనాన సర్వేలో గ్రామపంచాయతీ కార్యదర్శులు కీలక బాధ్యత వహించి వాటిని ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని అన్నారు గత పది నెలలుగా గ్రామ పాలకులు లేక గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినా ప్రజలకు సమస్యలు ఏర్పడకుండా ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మంజూర్, కల్పన ,స్వాతి, రమేష్,తోపాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.



## పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు



జన్నారం,డిసెంబర్ 9(వుదయం విలేఖరి) మండలంలోని రోటిగూడ గ్రామంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సుమారుగా 50 పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ,చూడి పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేసారు.అనంతరం పాడి పశువుల అభివృద్ధిపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ సిబ్బంది సంజీవ్, గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ.రవి,పాడి పశువుల పెంపకందారులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా పాలెపు శివరామకృష్ణ..



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు పాలెపు శివరామకృష్ణ నియామకమయ్యారు హైదరాబాదులో ఆదివారం జరిగిన 78వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు స్వాతంత్ర్యం కంటే ముందు స్థాపించబడిన ఎస్టీయు సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా సంఘ అభివృద్ధికి నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని శివరామకృష్ణ అన్నారు ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి సదానంద గౌడ్ లకు అలాగే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ బైరం హరికిరణ్ లకు శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రవి రాష్ట్ర కార్యదర్శి సీరంచ రవీందర్ మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్ కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు నల్ల సాయి కుమార్ కథలపూర్ మండల అధ్యక్షులు నల్ల రాజ్ కిరణ్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రావూఫ్ అఖీల్ అహ్మద్ రాజేష్ ప్రభాకర్,రమేష్ మేకల ప్రవీణ్ నరేష్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు

## ప్రజా పాలన వవిజయోత్సవాలు...

### మున్సిపల్ కమిషనర్ టీ మోహన్





మెట్ పల్లి డిసెంబర్ 9 (వుదయం విలేఖరి) ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఇంట్లో వాడి పడేసే ప్లాస్టిక్ డబ్బాలను వినియోగిస్తూ మిద్దె సాగు చేస్తూ సేంద్రీయ ఎరువుతో పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతున్న 18వ వార్డులో ఉంటున్న చిటికేసి లాస్య రంజిత్ దంపతులకు శాలువాతో సన్మానించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ చిటి కేసి లాస్య రంజిత్ దంపతులు గత మూడు సంవత్సరాల నుండి ఇంట్లో వాడే పడేసే ప్లాస్టిక్ డబ్బాలను వినియోగిస్తూ మిద్దె సాగు చేస్తున్నారు వారు చిన్న చిన్న మొక్కలను ఇంటి ముందు వేలాడదీస్తూ వచ్చి పోయే ప్రజలకు కనువిందు చేయిస్తున్నారు ఇంటి టెర్రస్ పైన పూల మొక్కలు పండ్ల మొక్కలతో పాటు ఇంట్లో అవసరమైన కూరగాయలను పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు వారికి ఇతరులు ఆదర్శంగా తీసుకొని తన ఇంట్లో సేంద్రియ ఎరువుతో మొక్కలను కాయగూరలను పెంచాలని తెలిపారు చిటికేసి లాస్య రంజిత్ దంపతులకు శాలువాతో సన్మానించినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు

## ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం...



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కోరుట్ల పట్టణానికి చెందిన కటుకం గణేష్ ను పట్టణానికి చెందిన మిత్ర బృందం సోమవారం శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మిత్రబృందం మాట్లాడుతూ కోరుట్ల పరిసరాల్లో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఇప్పుడు గత కొన్ని ఏళ్ల నుండి సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించి చుట్టుపక్కల ప్రాంతాల్లో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి మెరుగైన సేవలు అందించాలన్నారు ఈకార్యక్రమంలో టీయుడబ్ల్యూజెహెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ మిత్రబృందం తోకల రమేష్ పోతానీ ఆది మల్లయ్య సిరిపురం గణేష్ చంద్రమోహన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి...

### ప్రజావాణి ఫిర్యాదులు :25

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి తో కలని స్వీకరించారు ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆర్డీవోలు మధు సుధన్ జివాకర్ రెడ్డి కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు వివిధ జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రోక్తంగా అయ్యప్ప మహా పడిపూజ...



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల భీమునిదుబ్బలో గడెల రాజు స్వామి18వ దీక్ష సందర్భంగా మహా పడి పూజను అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా పుణ్యాహవాచనం గణపతి సుబ్రహ్మణ్యేశ్వర గౌరీ నవగ్రహ శివలింగానికి అభిషేకం అయ్యప్ప అనంతరం18వ మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించి కర్పూరం వెలిగించారు ఇట్టి పడి పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని భక్తి గీతాలను అలరించారు స్వాములు చేసే భజనలు భక్తి గీతాలు వచ్చిన భక్తులను అలరించాయి కంఠేశ్వర సేవా సమితి గురు స్వామి సాయిరాం గోపాల్ ఆధ్వర్యంలో స్వాములు పేట తుళ్ళి ఆడారు ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ పక్షాన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి గడెల రాజు స్వామిని శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి కోశాధికారి జుంబర్తి రమేష్ ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్ తులసి కృష్ణ సహాయ కార్యదర్శి కాసు క్రాంతి చలిగంటి వినోద్ కుమార్ గౌరవ సలహాదారులు మరిపెల్లి రవి గౌడ్ గడ్డం మధు మరిపెల్లి శంకర్ గౌడ్ వెంకటేశ్వర్ రావు జితేందర్ శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప దీక్షా పరులు భక్తులు పాల్గొన్నారు

## కథలాపూర్ మాజీ ఎంపీపీ భర్త భౌతిక గాయానికి నివాళులర్పించిన ఏనుగు మనోహర్ రెడ్డి



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు జవ్వాజి రేవతి భర్త జవాజి గణేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా సోమవారం వారి భౌతిక గాయానికి నివాళులర్పించి అనంతరం జరిగిన అంత్యక్రియలో పాల్గొన్న మార్కుపేడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం భూమయ్య నాయకులు సాగర్ రావు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిరంజీవి రిహాన్స్ గౌడ్ ని ఆశీర్వదించిన - సుద్దాల ఆత్మీయ బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : తీగల మహేష్ గౌడ్ శైలేజా కుమారుడు చిరంజీవి రిహన్స్ గౌడ్ మల్లికార్జున మినీ ఫంక్షన్ హల్ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర భువనగిరి మొదటి పుట్టినరోజు వేడుకల్లో, పాల్గొని ఆశీర్వదించి పుట్టిన రోజు వేడుకల మధ్య బంధు మిత్రుల నడుమ రిహన్స్ గౌడ్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మాజీ జెడ్పి చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడక వెంకన్న, ఉపాధ్యక్షుడు నాయిని కృష్ణ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్, విశ్వజ్యోతి విలేకేర్ బత్తిని మహేష్ గౌడ్ , మాజీ వార్డ్ నెంబర్ జంపాల భవ్యశ్రీ సోమన్న, డాక్టర్ యాదగిరి,ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ ఉద్యోగి దొంతి యాదగిరి,జంగచారి,భాస్కర్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, మాదనచారి, నాయకులు బంధుమిత్రుల మధ్య పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో, ఎన్నెన్నో మరెన్నో జరుపుకోవాలని చెప్పి మరియు ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యాలతోటి తులతూగాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామినీ ప్రార్థిస్తున్నామని శభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల కు ప్రజలు సహకరించాలి

### - ఏ డి సి పి ఆర్ ఏ ఎఫ్ వినోద్ గోపి



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని, ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆర్ ఎ ఎఫ్ ఎ డి సి పి వినోద్ గోపి అన్నారు. ఆయన సోమవారం డి సి పి రాజేష్ చంద్ర, ఎ సి పి రమేష్, సి ఐ కొండల్ రావుల ఆదేశాలతో మోటకొండూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ వరకు సి ఆర్ పి ఎఫ్ మరియు రాపిడ్ ఆక్షన్ పోర్స్ తో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు జరిగిన తమకు100 నెంబర్ కు పోన్ చేసి సమాచారం అందించాలని, మత పరమైన గోడవలు జరుగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రెండ్లీ పోలీసింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కళాజాత బృందం ఈ నెల 4నుండి 10వరకు యాదాద్రి భువనగిరి జిల్లా లో పర్యటించి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ ఇన్స్పెక్టర్ లు పి ఎస్ పూజారి, బి రాజు, సబ్ ఇన్స్పెక్టర్ లు నరసింహులు, చందు, మోటకొండూర్ ఎస్ ఐ పాండు, ఎ ఎస్ ఐ లింగం గౌడ్, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాగరాజు




కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో హెూరాహెూరి పోరులో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గెలిచిన కోరుట్ల పట్టణానికి చెందిన కడకుంట్ల నాగరాజు గెలుపొందారు ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా గెలుపుకు సహరించిన కొమిరెడ్డి కరం ఆజాద్ విజయ్ ఆజాద్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నానని నాకు వచ్చిన ఇట్టి అవకాశానికి యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు

## జనోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాలలో ఆధ్వర్యంలో



మెట్ పల్లి డిసెంబర్ 09 (వుదయం విలేఖరి) మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాలలో నలుగురు పూర్వ విద్యార్థులు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి అరుణ్ కుమార్ కథలాపూర్ వి గణేష్ జగిత్యాల హెడ్ క్వార్టర్స్ పి రాజ్ కిరణ్ కోరుట్ల ఎల్ రాహుల్ కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గా ఎన్నికైనా నలుగురుని కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మా కాలేజీలో చదివి కానిస్టేబుల్ గా ఎన్నికైన వీరిని కాలేజ్ తరఫున అభినందిస్తున్నట్టు అలాగే విధుల్లో మరింత పదోన్నతులు పొంది ఉన్నతమైన స్థానం పొందాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు

## తెలంగాణ ప్రధాత పుట్టిన రోజు వేడుకలు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కథనాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ లు మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా తాను ప్రత్యేక తెలంగాణ ఇవ్వడం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసి కూడా, కొత్త రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిజం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి మా తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచి తెలంగాణ రాష్ట్ర ప్రదాతగా సోనియా గాంధీ చిర స్థాయిగా నాలుకోట్ల తెలంగాణ ప్రజానీకం గుండెల్లో నిలిచిపోయారని వారు ఈ సందర్భంగా తెలిపారు ఈకార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి బిసీ సెల్ అధ్యక్షులు లింగాగౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల శంకర్ రమేష్ నాయక్ అలాగే సీనియర్ నాయకులు లింగారావు చెదలు సత్యనారాయణ కోటిపల్లి భూమరెడ్డి ఆకుల నారాయణ అంగ మహేష్ పబ్బ శ్రీనివాస్ మొయిద్దీన్ రేహన్ రాములు సాయాబు రాజ గంగారం సతీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండలంలోని మూత్తిరెడ్డి గూడెం గ్రామంలోని ఏ కే ఆర్ కన్వెన్షన్ హల్లో కొండాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మల్లారెడ్డి వేన కోడళ్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు

ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన అధ్యక్షులు బల్ల మహేష్ కు సన్మానం



యాదాద్రి భువనగిరి/ రాజపేట డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: బితెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నికైన లిబల్ల మహేష్ నేతలి ను సోమవారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, సిల్వేరు బాల్ రాజు గౌడ్ నెమిల కేదారి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, పొట్టబత్తిని భద్రయ్య, జిల్లా మండల నాయకులు రాంజీ నాయక్ బసవరాజు గౌడ్ చిమ్మి సత్యనారాయణ గౌర భక్కయ్య మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక విజయలక్ష్మి భాయి, ఉమా విజయలక్ష్మి జిల్లా బిక్షపతి బడే ఉపేంద్ర ఠాగూర్ విజయబాయి బత్తిని పాండు రంగ నరేష్ రామ్ రెడ్డి సిద్ధులు సుధాకర్ తిరుపతి పొట్ట బత్తిని వెంకటేశం నరిశెట్టి కనకయ్య గొల్లెల స్వామి రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ దొంకేన భాస్కర్ చల్లురు చిన్నపోచయ్య కలకుంట్ల సంపత్ కళ్లెం పాండు భాస్కర్ సిరిపంగా కరుణాకర్ ప్రశాంత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ

**–కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్.**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కన్నకళలు నెరవేర్చేందుకు సోనియా గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, సిల్వేరు బాల రాజు గౌడ్ నెమిల కేదారి గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్, మండల నాయకులు పాండవుల బసవరాజు గౌడ్, చిమ్మి సత్యనారాయణ, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, నాగపురి భాస్కర్, గౌర భక్కయ్య, మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక, విజయలక్ష్మి బాయి, ఉమా, విజయలక్ష్మి, జెల్ల బిక్షపతి, రంగ పాండు, రామ్ రెడ్డి, సిద్ధులు,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సుధాకర్, తిరుపతి, రంగ నరేష్, పొట్ట బత్తిని వెంకటేశం, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ భాస్కర్, సిరిపంగ కరుణాకర్, ప్రశాంత్, అంకతి రమేష్, శ్రీను, కొత్తజాల తాజా మాజీ ఉపసర్పంచి పండరి, నరిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కొత్తగూడ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు.సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అన్నారు.ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి తల్లి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీలను అమలు చేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి ప్రజలు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు కందిమల్ల మధుసూదన్ రెడ్డి, కారోజు రమేష్, పులుసం పుష్పలత శ్రీనివాస్, రాజ%శీ% సారంగం సీనియర్ నాయకులు, బోయినేని ప్రశాంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు, గుమ్మడి సమ్మయ్య ఆదర్శ రైతు మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి, వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి, ఇర్ప రాజేశ్వరరావు మాజీ సర్పంచ్, ఈసం స్వామి మాజీ సర్పంచ్, సుర పాపయ్య మాజీ సర్పంచ్, వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు, బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, బీరెల్లి సతీష్, దేస్య భానోత్ దేవేందర్, సిరిగిరి సురేష్, తోల%శీ% అనంతరావు, ఇక నరేష్, కందుల సందీప్, కత్తుల వెంకన్న, కళ్యాణ్, దారం భూపాల్, కాట్రోజు బిక్షపతి, చొప్పరీ కుమార్, ఈరియా, టెంటు వెంకన్న, ఆలూరి రాజు, గుండుక శ్రీను, భైరబోయిన రాజయ్య, వజ్జ పుల్లయ్య మాజీ సర్పంచ్, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన తల్లి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఊరుకొండ డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదినం పురస్కరించుకుని ఈరోజు నగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో స్టేజి వద్ద కేకు కట్ చేయడం జరిగింది. అదేవిధంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, సీనియర్ నాయకులు ఆయూబ్ పాషా, పట్టణ అధ్యక్షుడు అరిఫ్, యువజన విభాగం అసెంబ్లీ కార్యదర్శి మాసుం, యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బోయ రవి, సేవదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రఫీక్, జగదీష్, శివకుమార్, మధు రెడ్డి, రాజు,తదితరులు ఉన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి : రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం లో సోమవారం ప్రీ స్కూల్ పిల్లలకి యూనిఫామ్ అందజేశారు. అంగన్వాడీ టీచర్ స్వప్న, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బూత్ అధ్యక్షునిగా బెడిదే కృష్ణ



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి : రాజపేట లో భారతీయ జనతా పార్టీ 98వ, బూతు సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. బూత్ అధ్యక్షునిగా బెడిదె కృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా గౌట్టే రాజు, లాభార్ధి ప్రముఖ దాచేపల్లి శ్రీనివాస్ ని మంకీ బాత్ గాండ్ల నర్సింగరావు పోలింగ్ బూత్ ఏజెంట్ అంకతి శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ బేలే నవీన్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ దిడ్డి నరసింహులు స్వరూప మల్లేష్ చంద్రమౌళి సత్యనారాయణ చింతం వేణు, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిక్షపతిని పరామర్శ



రాయపర్తి డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి ):మండలం మైలారం గ్రామానికి చెందిన చిర్ర బిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా హాస్పిటల్ ను సందర్శించి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారు మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి : ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం చల్లూరు స్వాములతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కి మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో సిద్దేశ్వర స్వామి టెంపుల్ లో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసారు ,ఈ కార్యక్రమంలో శాగ నవీన్ బొంత రాజు వంశి చందర్ రెడ్డి ,నరసింహ రమేష్ భాస్కర్ ,కరుణాకర్ ,పవన్ అనిల్ కుమార్ వెంకటేష్ ,శివ మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.పి

# సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి : నాగిర్తి గోపి



యాదాద్రి భువనగిరి/రాజాపేట డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలని నర్సాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర సర్పంచుల తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ లను ఎక్కడి కక్కడ అరెస్టు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నర్సాపూర్ మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు ధర్మేందర్ సింగ్, చెరుకు విజయ కనకయ్య లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సంఘీభావం తెలుపుతూ జిల్లా ప్రజా ప్రతినిధుల అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య గౌడ్ నర్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సర్పంచులను అరెస్ట్ చేయడం ఖండిస్తూ పెండింగ్ బిల్లు ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం విడుదల చేయాలని కోరారు.

# కోట గుళ్ళ లో టీ ఎస్ ఎస్ పి రిజర్వు ఇన్స్ పెక్టర్ ప్రత్యేక పూజలు

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి):
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం పర్వదినం సందర్భంగా రేగొండ టీఎస్ ఎస్ పి రిజర్వు ఇన్స్ పెక్టర్ కుమ్మరి చంద్రన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు చంద్రన్నకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.



గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన రిజర్వ్ ఇన్స్ పెక్టర్ చంద్రన్నకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల దోపిడిని అరికట్టి కేంద్రాల వద్ద సరైన వసతులు కల్పించాలి

**–ధాన్యము కొనుగోలను వేగవంతం చేయాలి.**
**–ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.**
**–ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.**



ఖానాపురం డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోని రైతుల వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడిని అరికట్టి కొనుగోలు కేంద్రాల వద్ద సరియైన వసతులను ఏర్పాటు చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంసిపిఐ(యు), ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పెద్దారపు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వరి ధాన్యాన్ని పండిస్తే మార్కెట్ సౌకర్యం సరిగా లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారనితలుపుతూ ,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన మద్దతు ధర బోనస్ లభిస్తుందని రైతులు ఎంతో ఆశగా దురుచూస్తున్నారని తెలుపుతూ, కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు లేకపోవడం వల్ల మిల్లర్ల చేతిలో రైతులు బందీలైతున్నారని కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి 5 కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారని రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడంలేదని చెబుతున్నారని తెలుపుతూ, కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమ యంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్లలో రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పచేసి కొనుగోల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని తెలుపుతూ, కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యంలో 10 శాతం కూడా కాంటాలు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు.వాతావరణ మార్పు వలన ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన చిందే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యమును త్వరగా కొనుగోలు చేయాలని ఏఐకేఎఫ్, ఎంసిపిఐ(యు) పార్టీ తరఫున 8ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కలకొట్ల యాదగిరి, సంఘ%శీ% నాయకులు గొర్రె సామ్యేల్, వీరన్న, నరేష్, మల్లయ్య, వివేక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా మాజీ సర్పంచ్లను అరెస్ట్

రాయపర్తి డిసెంబర్ 9 ( వుదయం ప్రతినిధి ):పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు అసెంబ్లీ ముట్టడి కి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రాయపర్తి మండలంలో రాయపర్తి, కాట్రపల్లి, గన్నరం తాజా మాజీ సర్పంచ్ లు గారే నర్సయ్య, బోనగిరి ఎల్లయ్య, కుక్కల భాస్కర్, లను అక్రమంగా అరెస్ట్ చేసి రాయపర్తి పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేసిన సందర్భంగా వారిని రాయపర్తి పోలీస్ స్టేషన్ లో బిఆర్ యస్ నాయకులు పరామర్శించారు. తదనంతరం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పరిపాలన విధానం కుంటు పట్టిందని మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని బిల్లులను ఆపుతుందని హెచ్చరించారు. బిల్లులను విడుదల చేయకుంటే రాబోయే కాలంలో రాష్ట్రంలో ఉన్న సర్పంచ్ల అందరిని ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ



జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, తాజా మాజీ సర్పంచ్ లు కోదాడ దయాకర్ రావు, చిన్నల లక్ష్మి నారాయణ, చిన్నల రాజబాబు, బద్రు నాయక్, మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, ముద్రబోయిన సుధాకర్, గబ్బేట యాకయ్య, చందు నాయక్, రవీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం......

**–ప్రసాద దాత దాచేపల్లి శ్రీను స్వరూప దంపతులు.........**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి :రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. ప్రసాద దాతలు రాజాపేటకు చెందిన దాచేపల్లి శ్రీనివాసులు స్వరూప దంపతులు కుమార్తె వైభవి గత వారం పుట్టినరోజు పురస్కరించుకుని ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శేఖర్, మహిళలు, చిన్నారులు తదితరులున్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



డిసెంబర్ 9 దమ్మపేట (వుదయం ప్రతినిధి): ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా దమ్మపేట మండలం నాయుడుపేట ఎన్టీఆర్ రింగ్ సెంటర్లో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దమ్మపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు దిశ కమిటీ సభ్యులు యేసుమని, సేవారత్న గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, విచ్చేసారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటేశ్వరరావు, వాడపల్లి నవమణి రాజు, గణపా రాము, బొగ్గం యెహొషువ, మోర%శీ%పూడి వెంకటేశ్వరరావు దొడ్డ భాస్కర్ రావు , బొంతు రాజశేఖర్, నిమ్మగడ్డ త్రినాథ్, చల్లగుండ్ల చెన్నకేశవరావు, దొడ్డ సత్యనారాయణ, బాల రామారావు, బాల శేషుబాబు, వాడపల్లి రామారావు , దొండపాటి రామారావు , మాదల నాగబాబు , మాదల చంద్రరావు, స్వర్ణాల శ్రీను, జీలుగు కాంతారావు, భూబత్తుల శివ నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ ను అభినందించిన ఎమ్మెల్యే




వెల్దండ డిసెంబర్ 9( వుద యం ప్రతినిధి ) మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన వెల్దండ గ్రామం చెందిన మట్ట భరత్ గౌడ్ ను సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు హైదరాబాదులోని ఆయన నివాసంలో భరత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరత్ గౌడ్ కు శాలువా కప్పి అభినందించారు పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మురంగ ప్రచారం నిర్వహించాలని సూచించారు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ ఆనంద్, దినేష్, అజార్,, మహేష్, దస్తగిరి, శివ,, సాయి, జీవన్, అప్రోచ్,, శ్రీకాంత్, వెంకటేష్, శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ ను మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత రెడ్డి కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు

# ఈనెల 10వ ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు నిర్వహణ

**-ముఖ్యఅతిథిగా గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్వీ గంగాధర్ శాస్త్రి....**



మంచిర్యాల డిసెంబర్ 09వుదయం : భగవద్గీత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీన మంచిర్యాల భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్మన్ గోనె శ్యాంసుందర్రావు తెలిపారు. గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా ప్రసిద్ధ గాయకులు, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎల్ వి గంగాధర్ శాస్త్రి హాజరవుతున్నారని, ఈ సందర్భంగా వారు గీతా సందేశం భక్తులకు అందజేస్తారని వివరించారు. అదేవిధంగా గీతాచార్యులకు, భగవద్గీత పోటీ విజేతలకు బహుమతి ప్రధానం కూడా చేస్తారని కావున పెద్ద ఎత్తున విద్యార్థి విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో భావిభారత నిర్మాణంలో భాగస్వాములు కావలసిన విద్యార్థులు విదేశీ సంస్కృతికి ఆకర్షితులు కావడం, చెడు అలవాట్లకు బానిసలు అవుతున్న తరుణంలో వారిని సన్మార్గం వైపు నడిపించాలని ఉద్దేశంతో ప్రపంచానికి దశాదిశా చూపిన భగవద్గీతను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో అందరికీ అర్థమయ్యే విధంగా తెలుపాలని లక్ష్యంతో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఈనెల 10 11 వ తేదీలలో నిర్వహించే గీత జయంతి ఉత్సవాల వాల్పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత అధ్యయనమండలి సభ్యులు కటకం హరీష్, మాదంశెట్టి సత్యనారాయణ, డాక్టర్ కండే కృష్ణ, ద్రాక్షపల్లి చంద్రశేఖర్, డాక్టర్ జి.కృష్ణారెడ్డి, చందూరి ప్రభాకర్, చందూరి పురుషోత్తం, చిలువేరు శ్రీనివాస్, దత్తాత్రేయ బువ్వ , డాక్టర్ బద్రి నారాయణ, మల్లారెడ్డి, విశ్వేశ్వర శర్మ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ పరీక్షల వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించగలం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్09(వుదయం ప్రతినిధి): టాలెంట్ టెస్ట్ ల పరీక్ష లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించగలమని మహాదేవపూర్ మండలం విద్యాశాఖ అధికారి ప్రకాష్ బాబు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో మహాదేవపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ఏ, విగ్నేష్ ప్రథమస్థానం, జడ్.పి.హెచ్.ఎస్ సూరారం పాఠశాల విద్యార్థి పి, అభినేశ్వర్ మణి ద్వితీయస్థానం సాధించారు. అదేవిధంగా కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం పాఠశాల విద్యార్థి కే, అలేఖ్య ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థి కే. వంశీకృష్ణ ద్వితీయ స్థానం సాదించారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు ఈనెల 18వతేదినా భూపాలపల్లిలో జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టో పాల్గొనవలసి ఉంటుందని ఎంఈఓ ప్రకాష్ బాబు తెలిపారు ఇలాంటి టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థులలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరిత, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, భాస్కర్, సువర్ణ, మేరీ బాయ్, పద్మ, ప్రభాకర్ రెడ్డి,లు పాల్గొని విజేతలుగా రాణించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు

# ముధోల్ మండల బయోసైన్స్ ట్యాలెంట్ పరీక్షలో ద్వితీయ స్థానం సంపాదించిన విద్యార్థిని



బాసర డిసెంబర్ 09 ( వుదయం ప్రతినిధి) నేడు జరిగిన ముధోల్ మండల జెడ్ పీ ఎస్ ఎస్ ముధోల్ కేంద్రంలో జరిగిన బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ లో మా పాఠశాల జెడ్ పీ ఎస్ ఎస్ బాలికల తే/మి పదవ తరగతి విద్యార్థిని జి .కీర్తన ద్వితీయ స్థానం సాధించిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కవిత బయో సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీమతి శాయదా పర్వీన్ తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి.కవిత పాఠశాల ఉపాధ్యాయులు అంజుం పర్వీన్, కొక్కుల గంగాధర్, నీరజ కవిత యాదవ్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు..

రాయపర్తి డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి): మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ క్రీడాలు నేటి నుండి 12-12-2024 మూడు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలు మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గూగులోత్ కిషన్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ 40 గ్రామపంచాయతీలోని బాలురు బాలికలు ఉదయం 9:30 కి హాజరై రాయపర్తి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలో పాల్గొని విజేతలుగా నిలవాలని వారు కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధ్యాప నిఖిల్ రెడ్డి**



ఊర్కొండ డిసెంబర్ 9. వుదయం ప్రతినిధి:
నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన నప్పరి దశరథం అనారోగ్యంతో మృతి చెందారు.
విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రూ.5000/అందజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, పట్టణ అధ్యక్షుడు అరిఫ్, నాయకులు దయాకర్, రఫీక్, సీనియర్ నాయకులు నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ**



గద్వాల డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం (42) దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్య లను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా .అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఇంచార్జ్ ఆర్.డి.ఓ. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో 10 నుండి సీఎం కప్ క్రీడోత్సవాలు

యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి:
ప్రజా విజయోత్సవాలలో మండల స్థాయి క్రీడలలో భాగంగా ఈనెల 10వ తేదీ నుండి 12 వ, తేదీ వరకు మూడు రోజులు మండల స్థాయి క్రీడలు నిర్వించ ఉన్నట్లు ఎంపీడీవో, సీఎం కప్ 2024 మండల చైర్మన్ నాగవేణి తెలిపారు. సోమవారం ఆమె ఎంఈఓ చందా రమేష్ తో కలిసి విలేకరులకు వివరాలు చెప్పారు. రాజపేటలోని గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో ఈ క్రీడలు జరుగుతాయి అన్నారు.
మంగళవారం మొదటి రోజు పురుషుల విభాగములో , రెండవరోజు మహిళల విభాగంలో క్రీడలు, మూడవ రోజు మహిళలకు, పురుషులకు వేరువేరుగా అథ్లిటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. క్రీడాకారులు ఈ విషయాన్ని గమనించి ఉదయం 9:00 గంటలకు గురుకుల కళాశాలలో రిపోర్టు చేయాలని కోరారు. సిఎం కప్ 2024 వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న కాపీ ను చూపించి ఆటలలో పాల్గొనాలని కోరారు.

# 10 నుంచి 12 వరకు బయ్యారంలో సీఎం కప్ పోటీలు



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 9. రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆధ్వర్యంలో 'సీఎం కప్-2024'ను ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ క్రీడా విభాగాల్లో నిర్వహించనుంది. ఈ పోటీలు డిసెంబర్ 10,11,12 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సీఎం కప్ గేమ్స్ బయ్యారం బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించబడును. నిర్వహించు క్రీడలు కబడ్డీ,వాలీబాల్, కో కో, అథ్లెటిక్స్ ఈ క్రీడలు 14 నుండి 17 సంవత్సరాలు, 17 సంవత్సరాల పైబడిన వారు పోటీల్లో పాల్గొనవచ్చును. మండలంలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయబడును ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటలకు బయ్యారం బాయ్స్ హై స్కూల్ నందు నవోదు చేయించుకోగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9963822465.

# జన్నారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జన్నారం,డిసెంబర్ 9(వుదయం విలేకరి) మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం రోజున జన్నారం పట్టణంలో వారు కేకును కట్ చేసి సోనియాగాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ నేనని, ఆమె చలవ తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్,ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,సీనియర్ నాయకులు మిక్కిలినేని ం ా జ శే ఖ ం ్ , ద ం ం ం లక్ష్మీనారాయణ,ఇసాక్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సోమవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో శ్రీపాద విగ్రహం వద్ద సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి గ్రామంలో తీపి పంపకాలు చేశారు అనంతరం సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పవన్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు,తెలంగాణ ప్రదాత 4కోట్ల మంది ప్రజల చిరకాల స్వప్నని నెరవేర్చిన, తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను మా ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, లేతకారి రాజబాపు, మధు, జానీ, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ఎంపీ బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**



కొత్తగూడ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కపై చేసినా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ బిజెపి ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో అర్బన్ నక్సలైట్లు ఉన్నారని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వెంటనే అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. మంత్రి వర్గం లో అర్బన్ నక్సలైట్లు ఉన్నారని అనడం చౌచనియామైయినా మాట అని అన్నారు. బిజెపి లో కూడా నక్సల్స్ భావాజాలాలు కలిగిన ఎమ్మెల్యేలు.ఎంపీ లు ఉన్నారని ఆరోపించారు. మంత్రి సీతక్క మార్క్సిజం, లెనినిజం భావజాలం కలిగి రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నత మైన స్థానం పదవి కలిగి పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పేద ప్రజలకు అభివృద్ధి చేసే విధంగా సీతక్క అనేక కార్యక్రమాల్లో ముందకు పోతుందని అన్నారు. సీతక్క ఎదుగుదల ను ఓర్వలేక జిర్ణించు కోలేక ఆదివాసి ముద్దుబిడ్డ బడుగు బలహీనవర్గ ఆశాజ్యోతి మంత్రి సీతక్క పై కొంతమంది కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారాని బండి సంజయ్ ఖబర్దార్ అంటూ ఖండించారు. సీతక్క పై కుట్రలు చేస్తే చెల్లవు అని మీ యొక్క కుట్రలను పటా పంచలు చేస్తూ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. పేదల యొక్క ఎదుగుదలను, అభివృద్ధి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వెంటనే వాక్యాలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించిన - విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట : డిసెంబర్ వుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ప్రజా పాలన సందర్భంగా ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు.. ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గం ఎనిమిది మండలాల నుండి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద ఎతున్న హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించా ఆ తర్వాత, ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా మిత్రుల సమక్షంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడిన అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ వారు అందజేసిన సలహాలు సూచనలు స్వీకరించారు.

ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి. 3.5 కోట్ల రూ.లకు పైగా లబ్ది పొందారన్నారు.ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు. ప్రయాణించి...36 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారన్నారు.గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా 12 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారు.రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు 236 కోట్ల రూ. లబ్ధి పొందారన్నారు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా





ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారాని.ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందనన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి 7.50కోట్ల రూ. చెక్కులు అందించడం జరిగిందన్నారు.ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు %నూాజ% లు అందించడం జరిగిందన్నారు.

ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, 20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది.

త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకొనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు.ఆటోలు పునఃరుద్ధరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)అఖండ దీపారాధన మరియు కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం

జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తావడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు..

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నేతలు...
### టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు



మెట్ పల్లి డిసెంబర్ 09 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్ లు తినిపించుకున్నారు సోనియా గాంధీ ఇలానే ఆరోగ్యాంగా ప్రజా సేవలో ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా మెట్ పల్లి మండల ఫిషర్మెన్ అధ్యక్షులు రాజు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ మామిడి రాజశేఖర్ రెడ్డి రెండ్ల రమేష్ తోగిటి నాగరాజు రెబ్బాస్ మలేష్ మొగిలి రాజేందర్ సమీర్ సర్కార్ రాకేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోసిన్ కు సన్మానం...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరమ్ చంద్ విజయ్ ఆజాద్



మెట్ పల్లి డిసెంబర్ 09 (వుదయం విలేఖరి) ఆన్ లైన్ ఎన్నికల్లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు దివంగత నేతలు కొమిరెడ్డి రాములు జోతక్కల అనుచరుడు మోసిన్ మైనారిటీ కోటలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా గెలుపొందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చంద్ విజయ్ ఆజాద్ లు శాలువాతో సన్మానించారు తన విజయానికి సహకరించిన కరమ్ చంద్ విజయ్ ఆజాద్ తో పాటు జిల్లా కాంగ్రెస్ యువజన విభాగానికి మోసిన్ కృతజ్ఞతలు తెలిపారు యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

## గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు...




కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జగిత్యాల జిల్లాలోని 380 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క ట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం జిపిఎస్ ట్రాకింగ్ ప్రారంభించడం జరిగింది అదనపు కలెక్టర్లు బిఎస్ లత రెవెన్యూ గౌతమ్ రెడ్డి లోకల్ బాడీ కలిసి జిపిఎస్ ట్రాకింగ్ సాఫ్ట్వేర్ ప్రారంభించారు అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ డిఆర్డిఓ రఘువరన్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ...

### కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భారతమాత కూడలి వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి నిర్వహించారు అనంతరం హెచ్డిఎఫ్ నిధుల నుండి గ్రామాల అభివృద్ధి కొరకు కేటాయించిన నిధుల మంజూరు అయ్యాయి

వాటి ప్రొసీడింగ్స్ ప్రతి గ్రామానికి వెళ్లి అందజేస్తామని జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బయాలజీ టాలెంట్ టెస్ట్...



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు బయాలజీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు నేతృత్వంలో కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులతో పాటు స్థానిక విద్యార్థులచే తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహించిన ఈ బయాలజీ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు తెలుగు మీడియం బయాలజీ టెస్టులో మొదటి బహుమతిగా రెండవ బహుమతిగా కోరుట్ల కు చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మేఘన శ్రావణీలు గెలుపొందగా ఇంగ్లీష్ మీడియం నుండి అక్షయ జోగిని పల్లి సాయి దీప్ మోహన్ రావు పేట్ మొదటి రెండవ బహుమతులు గెలుపొందారు

విజేతలకు కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం బయో సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు వీర బత్తిని రాజగోపాల్ బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయిలో డిసెంబర్ 18 నిర్వహించే టెస్టులకు హాజరవుతారని మండల కన్వీనర్ కోగిల కృష్ణ పేర్కొన్నారు ఈకార్యక్రమంలో లక్ష్మీనారాయణ మూర్తి ప్రభాకర్ రమేష్ శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు

## బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

వనపర్తి, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్): జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సోమవారం బీసీ జాగృతి సేన మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా ప్రతి వార్షిక బడ్జెట్లో సమగ్ర అభివృద్ధికి 30 వేల కోట్లు కేటాయించాలని కోరారు.

## ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త

స్టాక్హెూమ్, స్వీడెన్లో 21 అక్టోబర్ 1833న కరోలినా – ఇమాన్యుయేల్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన ప్రపంచ ప్రఖ్యాత స్విడీష్ రసాయన శాస్త్రవేత్త, ఇంజనీర్, డైనమైట్ విస్ఫోటక రసాయనాన్ని కనుగొన్న పారిశ్రామికవేత్త, నోబెల్ బహుమతులను వ్యవస్థాపకుడు ఆల్ఫ్రెడ్ నోబెల్ తన ప్రేరణాత్మక 63 ఏండ్ల జీవితంతో ప్రపంచాన్ని ప్రభావితం చేసి డిసెంబర్ 10, 1896న మరణించారు. పిల్లవాడిగా పలు అనారోగ్యాల బారిన పడినప్పటికీ తల్లి మార్గదర్శకత్వం, ప్రేరణతో సృజనశీల మేధో వికాసంతో నవ్య ఆలోచనలకు పునాదులు వేశారు. 1837లో తండ్రి రష్యాకు తరలి వెళ్లడంతో నోబెల్ కూడా 1842లో రష్యాకు మకాం మార్చారు. తండ్రి విస్ఫోటన రసాయనాల వ్యాపారంలో స్థిరపడడంతో నోబెల్ విద్యాభ్యాసం ప్రైవేట్ ట్యూటర్ సహాయంతో సాగింది. 16 ఏండ్ల వయస్సు నాటికే రసాయన శాస్త్రవేత్తగా తన సత్తా చాటిన ఆల్ఫ్రెడ్ నోబెల్ పలు భాషల్లో (ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, రష్యన్, స్వీడీస్) పట్టు సాధించారు. 1850లో పారిస్లో రసాయనశాస్త్ర అధ్యయనానికి మకాం మార్చిన నోబెల్, తర్వాత యూఎస్లో కూడా తన పరిశోధనలు కొనసాగించారు. 1852లో తిరిగి రష్యాలో ఉన్న తన తండ్రి పరిశ్రమలో చేరి క్రిమిసన్ యుద్ధ సమయంలో మిలిటరీ పరికరాలు తయారు చేయడంలో నిమగ్నం అయ్యారు. 1856లో యుద్ధం అనంతరం తమ ఉత్పత్తులకు గిరాకీ తగ్గడంతో నష్టాల పాలు కావడం, 1859లో దివాళా తీయడం జరిగింది. తమ కుటుంబం తిరిగి స్వీడన్ తరలడంతో ఆల్ఫ్రెడ్ నోబెల్ ఒక చిన్న ప్రయోగశాలలో తన విస్ఫోటన రసాయనాల పరిశోధనలు ప్రారంభించడంతో గన్ పౌడర్ లాంటి బ్లాక్ పౌడర్, ద్రవ నైట్రోగ్లిజరిన్ తయారీలో కృతకృత్యులు అయ్యారు. తన పరిశోధనలు కొనసాగించిన నోబెల్ 1867లో "డైనమైట్"ను కనుగొని ప్రపంచ ఖ్యాతి గడించారు. తన పరిశోధనలు కొనసాగిస్తూ బ్లాస్టింగ్ జిలెటిన్, బాలిస్టైట్, ఆర్టిఫీసియల్ సిల్క్, బొఫోర్స్ లాంటి పలు రసాయనాలను రూపొందించడమే కాకుండా దాదాపు 350 పేటెంట్స్ నమోదు చేయగలిగారా.తను తయారు చేసిన విస్ఫోటక రసాయనాలను మానవ విధ్వంసానికి వినియోగించడంతో నిరాశకు లోనైన ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామా ద్వారా దాతృత్వం, మానవీయ కోణ ప్రదర్శనతో తన సంపాదనతో అంతర్జాతీయ స్థాయి "నోబెల్ బహుమతులు" ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. పలు అనారోగ్యాల కారణంగా 10 డిసెంబర్ 1896న ఇటలీలో మరణించారు. వివాహం చేసుకోకుండా ఒంటరి వాడిగా పరిశోధనలు కొనసాగించడం, 90కి పైగా విస్ఫోటక రసాయనాల పరిశ్రమలు నడపడే స్థాయికి ఎదగడం మనందరికీ, ముఖ్యంగా నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నది. రసాయన శాస్త్రంలో చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ రసాయన శాస్త్ర సమాజం కృత్రిమ మూలకం "నోబెలియం" అని నామకరణం చేయడం మనకు తెలుసు. నేడు ఫిజిక్స్, కెమిస్ట్రి, మెడిసిన్ రంగాలతో పాటు పీస్, లిటిరేచర్, ఎకనమిక్స్ రంగాల్లో కూడా ప్రతి ఏట ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారాలను నోబెల్ చనిపోయిన 5 ఏండ్ల తర్వాత 1901 నుంచి అందించడం చూస్తున్నాం. 1888లో ఫ్రెంచ్ వార్తగా పత్రిక వ్యాసంలో ఆల్ఫ్రెడ్ నోబెల్ను "ది మర్చంట్ ఆఫ్ డెత్" శీర్షికగా ప్రచురించడం గమనార్హం. "డైనమైట్ కింగ్"గా ఖ్యాతి గడించిన నోబెల్ పేరున శాంతి బహుమతిని నెలకొల్పడం విశేషం.

## నూతన బూత్ కమిటీల ఏర్పాటు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎకీన్ పూర్ అర్బన్ కాలని హనుమాన్ నగర్ భీముని దుబ్బ వార్డులలో నూతన బూత్ కమిటీలు నియామకం చేపట్టారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ పట్టణ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు పట్టణ ఉపాధ్యక్షులు మల్క అంజనేయులు

ఎర్ర రాజేందర్ గుద్దేటి రాజేందర్ బూత్ అధ్యక్షులు తోట దుర్గా ప్రసాద్ చెట్టిపెల్లి మమత ఓం ప్రకాష్ మనిరాజ్ నెమురి విజయ్ కుమార్ పత్తి సురేష్ ఎర్ర హారిక జాగిలం శంకర్ బూత్ కమిటీల సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తల్లి తొలి విగ్రహం పాలమూరు జిల్లాలోనే..!

దేవరకద్ర, డిసెంబర్ 9(ఎ.ఎం.ఎస్): రాహుల్ గాంధీ జోడోయాత్ర 2022 అక్టోబర్ 23న తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా కర్ణాటక సరిహద్దు టై రోడ్డులో తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం యాత్ర 3 రోజుల విరామం తర్వాత అక్టోబర్ 27న నారాయణపేట జిల్లాలో పునః ప్రారంభమైంది. ఈ క్రమంలో మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం లాల్ కోట ఎక్స్ రోడ్లో మరో విగ్రహం ఆవిష్కరించారు. అదే విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రతిష్టాపనించనుంది.

## పూర్' కేటగిరీలో కొనసాగుతున్న గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గత నెలరోజుల కన్నా ఇప్పుడు గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయి. గాలి నాణ్యతలు తీవ్ర స్థాయి నుంచి.. వెరీ పూర్ కేటగిరీ.. ఆ తర్వాత.. కొన్నిరోజులుగా 'పూర్' కేటగిరీలో నమోదవుతున్నాయి. తాజాగా ఈరోజు (సోమవారం) ఉదయం 8 గంటల సమయంలో ఎక్యూఐ 231 వద్ద నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. అయితే గాలి నాణ్యతలు మెరుగుపడినా..దట్టమైన పొగ మంచు వల్ల దృశ్యమానత పరిమితంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. కాగా, ఢిల్లీలో కొన్ని ప్రాంతాలు అలీపూర్ 239, ఆనంద్పూర్ 276, అశోక్ విహార్ 254, బవానా 280, బురారి 220, సిఆర్ఆర్ఐ మథురా రోడ్ 152, డిటియు 196, ద్వారకా సెక్టార్ 8 : 291, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 242, లోధి రోడ్ 154, ముండ్కా 315, నరేలా 249, పూసా 170, వివేక్ విహార్ 230 వద్ద ఎక్యూఐలు నమోదయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.